గెడా రంగారావు

అందమైన అమ్మాయిలు

శశిభూషణ్

ఖలీల్ టిఫిన్ తినడం ముగించి, బిల్లు చెల్లించి హోటల్ లోంచి బయటికి నడిచాడు. పేవ్ మెంటు మీద నిలబడి సిగరెట్ వెలిగించుకున్నాడు. రెండు నిమిషాలు అక్కడే నిలబడి, సిగరెట్ తాగటం అయ్యాక నెమ్మదిగా బయలుదేరాడు.

ఖాళీగా వెళ్తున్న టాక్సీని పిలిచి, ఎక్కి కూర్చున్నాడు.

"ఎక్కడి కెళ్ళాలి సార్?" అడిగాడు డ్రైవర్ మీటరు మారుస్తూ.

"టి. నగర్. మోతీలాల్ స్ట్రీట్!" అని సీట్లో వెనక్కివాలి కళ్ళుమూసుకున్నాడు ఖలీల్.

4

టాక్సీ బయలుదేరింది.

ఇది తన తొలి ప్రయత్నం. తను ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. పద్దెనిమిదేళ్ళు వుంటాయి సుమతికి. చాలా అందంగా వుంటుంది. తను వెళ్ళే సమయానికి యింట్లో వుంటుందా? తన మాటల్ని నమ్మకుంటే? నమ్మించాలి. యోచిస్తున్నాడు ఖలీల్ తీవ్రంగా – చాలా తీవ్రంగా.

కోడంబాకం హైరోడ్డు చేరుకుంది టాక్సీ. అక్కడ నుంచి ఉస్మాన్ రోడ్డు వైపు తిరిగి వేగంగా పరుగెత్త సాగింది.

ఖలీల్ ఆలోచనలు తెగటంలేదు.

"సార్, ఇదే మోతీలాల్ స్ట్రీట్. ఈ వీధిలో ఎక్కడి కెళ్ళాలి?"

డ్రైవర్ మాటలు విని ఈ లోకంలోకి వచ్చాడు ఖలీల్. మీటర్ ప్రకారం డబ్బు యిచ్చేసాడు. టాక్సీ దిగి, "దగ్గరేలే! నేను నడిచి వెళతానులే" అంటూ ముందుకు వెళ్ళాడు ఇళ్ళ నెంబర్లు చూసుకుంటూ.

టాక్సీ వెళ్ళిపోయింది.

ఓ యింటిముందాగి తలుపు తట్టాడు ఖలీల్.

అందమైన యువతి తలుపు తెరిచింది.

"మీ నాన్నగారి పేరు ధర్మారావ్ కదమ్మా!" అడిగాడు ఖలీల్.

"అవును" అందామె, ఖలీల్ ఎవరో అర్థంకాక.

"పతి అండ్ పతి ప్రావిజినల్ స్టోర్స్‌లో అకౌంటెంట్ గా పనిచేస్తున్నారు?"

అవునన్నట్లు తలూపిందామె.

"అయితే నేను యిల్లు వెతకడంలో పొరబడలేదన్న మాట!"

"నాన్నగారి కోసం వచ్చారా?" అడిగింది.

చిన్నగా నిట్టూర్చి, "కాదమ్మా! నీకోసమే వచ్చాను" అన్నాడు ఏదో తప్పు చేసినవాడిలా తల దించుకుంటూ.

"నాకోసమా!" ఆశ్చర్యపోయిందామె.

"అమ్మా! నీ పేరు, ఇంకా కొన్ని వివరాలు మీ నాన్నగారే చెప్పి పంపించారు. నువ్వు నన్ను క్షమించాలి సుమతీ! నేను—" అంటున్నాడు ఖలీల్.

"అసలు సంగతి ఏమిటో చెప్పండి!" కాస్త విసుగ్గా అంది సుమతి.

"చెబుతానమ్మా! నా పేరు రాజగోపాల్. అడయార్‌లో వుంటున్నాను. డాక్టర్ని నేను. ఉదయం ఎనిమిది గంటలై వుంటుంది. రోడ్డుమీద పరధ్యానంగా నడుస్తున్న మీ నాన్నగారికి నా కారు ఢీకొన్నది. పెద్ద ప్రమాదం ఏం జరగలేదు దేవునిదయవల్ల. మీ నాన్నగారు—"

"నాన్నగారికేమైంది? ఇపుడెలా వుంది?" కంగారుగా అడిగిందామె, ఖలీల్ మాటలు పూర్తిగా విన్పించుకోకుండా.

"నాన్నగారికేం ఫర్వాలేదమ్మా! చిన్న చిన్న దెబ్బలు తగిలాయి. క్రింద పడగానే స్పృహ కోల్పోయారు."

సుమతి మొఖంనిండా చెమటపట్టేసింది.

"భయపడకమ్మా! నాన్నగారు యిపుడు క్షేమంగానే వున్నారు. నా డిస్పెన్సరీలోనే బెడ్ మీద పడుకుని వున్నారు, నిన్నే కలవరిస్తూ. వారికి ఇంజక్షన్ యిచ్చి,

నేనిలా వచ్చాను. త్వరగా బయలుదేరమ్మా!" అన్నాడు ఖలీల్ నెమ్మదిగా.

సుమతికి ఏడుపు రాబోయింది. బలవంతంగా దాన్ని దిగమింగుతూ, "నాన్నగారు మళ్ళీ మామూలు మనిషి కావటానికి ఎన్నిరోజులు పడుతుంది డాక్టర్?" అడిగింది.

"రెండు మూడు రోజుల్లో మళ్ళీ మామూలుగా తిరగ్గలరు."

సుమతి లోపలికి పరుగెత్తింది. ఐదు రూపాయలనోటు సూట్ కేస్ లోంచి తీసుకుని హేండ్ బ్యాగ్ లో పడేసుకుంది. కంగారుగా చెప్పులు తొడుక్కుని, "పదండి, డాక్టర్!" అంది ఖలీల్ దగ్గరగా వచ్చి.

"ఇంటికి తాళంవేసి బయలుదేరమ్మా!"

లోపలికి వెళ్ళి, వెంటనే తిరిగొచ్చింది సుమతి, అటు తిరిగి తలుపుమూసి, తాళం వెయ్యసాగింది యింటికి.

జేబులోంచి ఓ కవరు తీసి, వీధివైపు తెరిచి వుంచిన కిటికీగుండా లోపలికి జారవిడిచాడు ఖలీల్.

సుమతి తాళం వెయ్యటం పూర్తి కాగానే యిటు తిరిగింది.

"త్వరగా పదండి డాక్టర్!" అంది తండ్రికెలావుందో ననే కంగారులో.

సుమతిని తీసుకొని రోడ్డుమీదికి వచ్చాడు ఖలీల్. నాలుగు నిమిషాల తర్వాత ఖాళీ టాక్సీ దొరికింది. ఇద్దరూ కూర్చున్నారు.

సుమతి గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి. రకరకాలుగా వూహిస్తోందామె మనసు.

ఖలీల్ క్రిందికి దిగాడు ఓచోట టాక్సీ ఆపించి. మీటర్

ప్రకారం డబ్బు యిచ్చాడు. చేసేది లేక సుమతి కూడా దిగింది.

టాక్సీ వెళ్ళిపోయింది.

అరవై గజాలు దాదాపు నడిచి, ఓ ఆవరణంలోకి తిరిగాడు ఖలీల్.

గేటుముందు ఘూర్ఖా లేడు.

అతను ఇంటిముందు కాకుండా, యింటికి కాస్త దూరంలోనే టాక్సీ ఎందుకు ఆపించాడో-అవన్నీ యోచన చెయ్యలేదు సుమతి. కంగారుగా అతని వెనకే వెళ్తోంది.

రెండంతస్తుల భవనమది. చుట్టూ ప్రహరీగోడ ఎత్తుగా వుంది. భవనానికి గేటుకి మధ్యలో ఒకవైపు చిన్న పూలతోట వుంది. పోర్టికోలో ఫియట్ కారొకటి నిలబడి వుంది. ప్రస్తుత నాగరికతకి చిహ్నంగా వుందా యిల్లు.

అవన్నీ పరిశీలనగా చూళ్ళేదు సుమతి. గబగబ ఖలీల్ వెంట నడిచిపోతోంది.

మేడమీదికి వెళ్ళిన తర్వాత ఒక గదివైపు చెయ్యి చూపిస్తూ, "నాన్నగారు ఆ గదిలో వున్నారమ్మా! వెళ్ళి చూడు" అన్నాడు ఖలీల్, మొఖానికి పట్టిన చెమటని జేబురుమాలుతో అద్దుకుంటూ.

సుమతి తలుపు తోసుకుని గదిలోకి పరుగెత్తింది.

గదిలో ధర్మారావ్‌గారు లేరు. గది మధ్యలో ఒక సోఫా వుంది. దానిముందు చిన్న టీపాయ్ వుంది. అంతకుమించి మరెటువంటి ఫర్నిచర్ లేదా గదిలో.

సుమతి ఆశ్చర్యపోతూ వెనుదిరిగింది.

గది తలుపు బంధింపబడి వుంది అప్పటికే.

2

ఖలీల్ చాలా వీధులు తిరిగి మౌంట్ రోడ్డులోకి ప్రవేశించాడు. ప్రక్కలకు, వెనక్కి చూడటంలేదతను తలొంచుకుని నడుస్తున్నాడు పేవ్ మెంట్ మీద.

ఓ హోటల్ ముందాగి, సిగరెట్ వెలిగించుకున్నాడు. ట్రాఫిక్ ని చూస్తూ సిగరెట్ కాల్చుకోసాగాడు. రెండు నిమిషాల తర్వాత సిగరెట్ పారేసి, హోటల్లోకి నడిచాడు. స్పెషల్ రూంలో కూర్చుని భోజనం చేశాడు.

సర్వర్ బిల్లు తెచ్చాడు.

ఆరు రూపాయలు అయ్యింది బిల్లు.

జేబులోంచి ఏడు రూపాయినోట్లు తీసి, సాసర్ లో పడేసాడు ఖలీల్.

సర్వర్ వినయంగా విష్ చేసి, సాసర్ అందుకున్నాడు.

జేబులోంచి పిస్తోలు తీసాడు ఖలీల్.

పిస్తోలు చూసి గడగడ వణకిపోయాడు సర్వర్.

చిన్నగా నవ్వి, "భయపడక!" అన్నాడు ఖలీల్. "జాఫర్! ఇది ఎప్పుడూ వుంటుంది నా దగ్గర. మర్చిపోవద్దు!" అంటూ పిస్తోల్ని జేబులో పెట్టుకున్నాడు.

సర్వర్ జాఫర్ కి అప్పటికి తగ్గింది ఒణుకు.

"జాఫర్! నీ సహకారంతో నా తొలి ప్రయత్నం దివ్యంగా ఫలించింది. సాయంత్రంలోగా మరో ఐదుగురు అమ్మాయిల ఎడ్రస్ లు, వారి వివరాలు కావాలి నాకు. ఇదిగో ఈ రోజు నీ కూలి" అంటూ పదినోట్లు తీసి జాఫర్ కిచ్చాడు ఖలీల్.

వందరూపాయలు జేబులో పడేసుకుని, ఇంకా ఖలీల్ చేతిలోవున్న నోట్లకట్టని చూస్తున్నాడు జాఫర్.

"పెళ్ళి అయి వుండకూడదు. అమ్మాయిలు అందంగా వుండాలి. తెల్సిందా?" అంటూ లేచి నిలబడ్డాడు ఖలీల్ నోట్లకట్టని కోటుజేబులో పడేసుకుని.

"అలాగే సార్!"

"జాఫర్! ఏమాత్రం పొరపాటు జరిగినా ఇద్దరం జైల్లో వుంటాము. జైలు జీవితం ఎలా వుంటుందో..."

"పొరపాటు జరగనివ్వను సార్!"

"గుడ్! రాత్రి ఇక్కడే భోంచేస్తాను. అపుడు యివ్వు ఎడ్రస్‌లు" అని బయటికి నడిచాడు ఖలీల్.

3

తలుపు తెరుచుకునేసరికి వులిక్కిపడి, సోఫాలోంచి లేచి నిలబడింది సుమతి.

ఖలీల్ లోపలి కొచ్చాడు. వెంటనే తలుపుమూసి, లోపల్నించి లాక్ చేసి, తాళం చెవిని కోటుజేబులో పడేసుకున్నాడు.

తీక్షణంగా ఖలీల్‌ని చూసింది సుమతి.

చిన్నగా నవ్వాడు ఖలీల్. "ఆకలిగా వుందా?" అడిగాడు.

చెప్పు తీసుకుని అతని మొఖంమీద కొట్టాలని అన్పించింది సుమతికి. ఎలాగో వుద్రేకాన్ని అదుపులో పెట్టుకోగల్గింది.

"మా నాన్నగారికి దెబ్బలు తగిలాయని నమ్మించి, నన్ను యిలా తీసుకురావటంలో నీ వుద్దేశం ఏమిటసలు?" అరిచింది కోపంగా.

"నిన్ను మోసగించానని చెప్పటానికి చింతిస్తున్నాను సుమతీ!" అన్నాడు ఖలీల్ సోఫాలో కూర్చుని.

"సిగ్గులేదూ! ఒక ఆడపిల్లని మోసం చేసింది చాలక మళ్ళీ వాగుతున్నావా?"

"సిగ్గా? అది వుండవల్సింది నీకు, నువ్వు ఆడదానివే కాని, చిన్న పిల్లవు కాదు. పద్దెనిమిదేళ్ళు వుంటాయి నీకు."

"రాజగోపాల్! మర్యాదగా నన్ను మా యింటివద్ద.."

ఆమె మాటలకు అడ్డుపడ్డాడు ఖలీల్.

"సారీ సుమతీ! నా పేరు రాజగోపాల్ కాదు- ఖలీల్. నాది భారతదేశం కాదు- పాకిస్తాన్."

ఉలిక్కిపడింది సుమతి.

"నన్నేం చేస్తావు?" అడిగింది భయంభయంగా.

"నేను గూఢచారిని. నీతో కొంచెం పనివుండి నిన్నిలా తీసుకొచ్చాను."

గూఢచారికి తనతో ఏం అవసరం కలిగింది? పాకిస్తాన్ అంటున్నాడు- భారత ప్రభుత్వానికి తెలిస్తే? ఏదేదో వూహిస్తోందామె.

"కూర్చో సుమతీ!"

సుమతికి వుక్రోషము, ఏడుపు ముంచుకొచ్చాయి. ఏడవటం యిష్టంలేక లేని ధైర్యాన్ని తెచ్చుకుంది. ముందు వెనుకలు ఆలోచించకుండా చెప్పుతీసుకొని ఖలీల్ దవడలు వాయించేసింది.

"నువ్వు గూఢచారివో, గూండావో నా కనవసరం. మర్యాదగా నన్ను వదిలిపెట్టు మా యింటివద్ద!" అంది చెప్పు కాలికి తొడుక్కుంటూ.

"సుమతీ!" గదిలో ప్రతిధ్వనించింది ఖలీల్ అరుపు.

"ఈ గది సవుండ్ ప్రూఫ్. నువ్వు ఏడ్చినా, అరచినా ఎవరికీ తెలియదు చుట్టుపక్కల యిళ్ళవాళ్ళకు," అంటూ లేచి ఆమె మీదపడ్డాడు.

"ఛీ. వదులునన్ను" అరిచింది, పెనుగులాడింది.

ఖలీల్ మరింతగా విజృంభించాడు. ఆమెని ఎత్తి సోఫా లోకి విసిరాడు.

"నీకు దండం పెడతాను- నన్ను వదిలిపెట్టు!" అంది ఏడుస్తూ.

పకపకా నవ్వాడు ఖలీల్.

"నన్ను చెప్పుతో కొట్టినప్పుడు ఈ ఏడుపుని ఎక్కడ దాచుకున్నావ్?" అంటూ లేచి మీదికిదూకే పులిలా- ఆమె మీదికి దూకాడు.

4

అర్ధరాత్రి అయ్యింది.

న్యూ ఐలెండ్ మౌనంగా నిద్రపోతూంది. వెన్నెల ద్వీపమంతా సమంగా కురుస్తుంది. ఆ రోజు పౌర్ణమి కావటంతో ఆహ్లాదకరంగా వుంది వాతావరణం.

పగలంతా కష్టపడిన కూలీలు హాయిగా నిద్రపోతు న్నారు గుడారాల్లో.

ప్రఖ్యాత పాకిస్తాన్ రహస్య గూఢచారి రహిమాన్ తన గుడారంలో ఒంటరిగా పడుకునివున్నాడు కేంప్ కాట్ మీద. అతను నిద్రపోవటంలేదు. ఏదో ఆలోచిస్తున్నాడు దీర్ఘంగా. అతని మస్తిష్కంలో ప్రొఫెసర్ జలాలుద్దీన్ డైరీలోని విషయాలు మెరిసి- అంతలోనే మాయమై పోతున్నాయి.

గుడారాలకు కావలి కాస్తున్నవాడు, కునికిపాట్లు పడు తున్నాడు ఓ చెట్టుకు ఆనుకుని నిలబడి. వాడి చేతిలో మెషిన్‌గన్ వుంది.

స్టీమ్‌బోట్ యింజను ఆఫ్ చేసి, క్రిందికి దిగాడు గఫార్. బోటు అలల తాకిడికి దూరంగా వెళ్ళిపోకుండా ఒడ్డునే

వున్న కొయ్యదిమ్మకు బిగించేశాడు గఫార్.

ఆ స్టీమ్‌బోట్‌లో సుమతి వుంది, కాళ్ళు చేతులు బంధింపబడి. అరవడానికి వీల్లేకుండా నోటికి టేపు అతికించబడివుంది.

సుమతి కట్లు ఊడదీసేసాడు గఫార్. నోటికున్న టేపు కూడా తీసేశాడు.

"దిగు!" అన్నాడు కర్కశంగా.

అప్పటివరకు సముద్రంమీద స్టీమ్‌బోట్‌లో బందీగా ప్రయాణం సాగించిన సుమతి కిక్కురుమనకుండా గఫార్ వెంట నడిచి న్యూఐలెండ్ భూభాగంమీద కాలుపెట్టింది.

కాపలావాడు చూసేశాడు సుమతిని, గఫార్‌ని.

"ఎవరు?" అరిచాడు మెషిన్‌గన్‌ని సరిచేసుకుంటూ.

"సీక్రెట్ ఏజంట్ ఎక్స్ 8" చెప్పాడు గఫార్.

కాపలావాడు కర్రలా బిగుసుకుపోయి, గఫార్‌కి సెల్యూట్ చేసాడు.

సుమతిని తీసుకుని రహిమాన్ వున్న గుడారంలోకి వెళ్ళాడు గఫార్.

మొత్తం ఆరు గుడారాలు.

మిగిలిన ఐదు గుడారాల్లోనూ పాతికమంది కూలీలు నిద్రపోతున్నారు. కాపలా పని మూడు గంటల కొకడు చూస్తాడు. తన షిఫ్టు అయిపోయిన వెంటనే వెళ్ళి మరొకడిని లేపుతాడు. ప్రస్తుతం న్యూ ఐలెండ్ భూభాగంమీద ఇరవై తొమ్మిదిమంది వున్నారు సుమతితో కల్సి.

కూలీల గుడారాల్లో కలకలం బయలుదేరింది. అందరూ నిద్రలేచి సుమతివున్న గుడారంకేసి రాసాగారు.

రహిమాన్ గుడారం వెలుపలికెళ్ళి నిలబడ్డాడు.

13

"ఆవేశాన్ని అణచుకోండి! గఫార్ ఒకే ఒక యువతిని తీసుకొచ్చాడు. మీ రందరూ జంతువుల్లా ప్రవర్తించారంటే ఆమె చనిపోవటం ఖాయం" అంటున్నాడు రహిమాన్.

కూలీలు విన్పించుకునే స్థితిలో లేరు. వారు స్త్రీ మొఖం చూసి ఆరు నెలలు అయ్యింది. ఆ ద్వీపంమీదే పడివున్నారు, యంత్రాల్లా పనిచేస్తూ. పెద్దగా కేకలు పెడుతూ రహిమాన్ని తోసుకుంటూ గుడారంలోకి జొరబడ్డారు.

అప్పటివరకు ప్రశాంతంగా వున్న న్యూ ఐలెండ్ కేకలతో, ఈలలతో, నవ్వులతో మారుమ్రోగి పోయింది. దిక్కుతోచక గుడారంలోంచి వెలుపలికి వచ్చేసాడు సుమతిని అక్కడే వదిలేసి.

సుమతి అరుపులు హృదయ విదారకంగా విన్పిస్తున్నాయి గుడారంలోంచి.

రహిమాన్ భయపడినంతా జరిగింది చివరికి.

సుమతి ప్రాణాలు గాల్లో కల్సిపోయాయి, రెండు గంటల్లోనే.

5

ఏడ్చి ఏడ్చి నిద్రపోయింది వనజ.

నేలమీద పడుకుని అమాయకంగా నిద్రపోతున్న వనజని చూసి నిట్టూర్చింది జుబేదా.

ఆ గదిలో వాళ్ళిద్దరు మాత్రమే వున్నారు.

"వనజా! వనజా!" వనజని తట్టిలేపింది జుబేదా.

ఉలిక్కిపడి, లేచి కూర్చుంది వనజ.

"ఏమిటక్కయ్యా?" అంది.

"ఎలాగైనా ఇక్కణ్ణుంచి తప్పించుకోవాలి! ఇద్దరం కల్సి ఆలోచిస్తే ఎవరికో ఒకరికి ఏదో ఒక ఐడియా రాక

పోదు. నువ్వు కూడా ఆలోచించు,'' అని సోఫాలో వెనక్కి వాలింది జుబేదా.

"ఆకలేస్తోందక్కయ్యా!" అంటూ లేచివెళ్లి సోఫాలో కూర్చుంది వనజ.

"పిచ్చిపిల్లా! ఇది మన యిల్లు కాదు—"

తలుపు తెరుచుకుంటున్న చప్పుడు విని యిద్దరూ అటు చూశారు.

ఖలీల్ లోపలికి వచ్చాడు.

"మిస్టర్ రాజగోపాల్! మమ్మల్ని ఎందుకిలా మోస చేసి తీసుకొచ్చావు? ఇంకా ఎంతమందిని తీసుకొస్తావు? అడిగింది జుబేదా సాధ్యమైనంతవరకు కోపాన్ని తగ్గిం కుంటూ.

"మిస్ జుబేదా! అయామ్ వెరీ సారీ! నా అసలు ే ఖలీల్. మిగిలిన వివరాలు మరోసారి చెబుతాను. ఇది ఇవి తినండి!" అంటూ చేతిలోని బిస్కట్ పేకట్లు మీదికి విసిరాడు.

"ఇద్దరికీ చెపుతున్నాను జాగ్రత్తగా వినండి! వి వచ్చిన తర్వాత ఇక్కణ్ణుంచి ఓ అమ్మాయిని తీసుకెళ్ళా ఆమె పేరు సుమతి. సుమతి ఇప్పుడెక్కడుందో వి రంటే మీ గుండెలు పగిలిపోతాయి. పిచ్చివేషాలు కుండా వున్నారంటే మీ కొచ్చిన ప్రమాదం ఏంటే

"ఇంతకూ మమ్మల్ని ఏం చేస్తావు?" సాలో అడిగింది జుబేదా.

"పెళ్ళి" అని నవ్వి—"పెళ్ళి చేస్తాను మీకు. నమ్మినా నమ్మకపోయినా జరగబోయేది మాత్రం ఇంకా కొందరు యువతులు కావాలి నాకు. యు

సేకరించడం పూర్తయిన వెంటనే మనం ఇక్కడనుంచి వెళ్లిపోతాం! ఈ రోజుకి ఎలాగో బిస్కట్స్‌తో సరిపెట్టుకోండి! రేపటినుంచి మీకు అన్ని సౌకర్యాలు కలిగిస్తాను'' అన్నాడు ఖలీల్.

''నాన్‌సెన్స్! మా పెళ్లిళ్లు చెయ్యడానికి నీ వెవరు?'' అర్చింది జుబేదా.

''సిస్టర్, జుబేదా! రవిని మర్చిపోక తప్పదు నువ్వు—'' అంటున్నాడు ఖలీల్.

చిన్నగా ఏడుపు మొదలుపెట్టింది వనజ.

''ఇప్పుడు రాత్రి ఒంటిగంట అయ్యింది. కాసేపు ఏడవటం ఒంటికి మంచిదే! గంటల తరబడీ ఏడవకుండా, అరగంటపాటు యిద్దరూ ఏడ్చుకుని, ఆ తర్వాత నిద్రకు పడండి! గుడ్ నైట్!'' అంటూ గదిలోంచి వెళ్ళిపోయాడు ఖలీల్. అతని వెనకే తలుపు మూసుకుంది.

''ఏడవకు వనజా! వీ డెవడో పెద్ద గూండాలా వున్నాడు. తప్పకుండా వీడి పాపం పండిపోతుంది. రవి ఎవరో నీకు తెలియదు కదూ!'' అంటూ వనజ కళ్లు తుడిచి, యిలా అంది జుబేదా.

''నా కాబోయే భర్త పేరు రవి. అతను నేను ప్రేమించుకున్నాం. నేను అదృశ్యమైన సంగతి ఇదివరకే అర్థమై వుంటుంది రవికి. తప్పకుండా అతను పోలీసు రిపోర్టు యిచ్చి వుంటాడు. అదృష్టం కల్సివస్తే ఇక్కణ్ణుంచి పారిపోవటం పెద్ద కష్టమేమీ కాదు. నా మాట విని ఈ బిస్కట్లు తిను___'' అంటూ ఏవేవో మాటలతో ధైర్యం చెపుతూ వనజకి కాసిన్ని బిస్కట్లు యిచ్చి, తనూ కొన్ని తిన్నది జుబేదా.

6

"కూర్చోండి!" అన్నాడు డిటెక్టివ్ అజిత్.

"నా పేరు రవి. మీ యిద్దరిలో డిటెక్టివ్ అజిత్ గారు ఎవరో నాకు తెలియదు" అన్నాడు రవి, అజిత్ చూపించిన కుర్చీలో కూర్చుని.

అజిత్ చిన్నగా నవ్వి—"నేనే!" అన్నాడు.

"వీరు—" అన్నాడు రవి.

"నా అసిస్టెంట్—పేరు ప్రతాప్" చెప్పాడు అజిత్.

రవి జేబులోనుంచి ఓ కవరుతీసి బల్లమీద పడేశాడు.

"ఇది నాకు ఈ రోజు వుదయం పోస్టులో వచ్చింది' అన్నాడు.

అజిత్ కవరులోని కాగితాన్ని తీసి చదువుకున్నాక యథాప్రకారం కాగితాన్ని కవరులో పెట్టేస్తూ—"డబ అందిందా—ఆ వుత్తరంలో వ్రాసిన ప్రకారం?" అడిగాడ

తలూపి, పాంటు బాక్ పాకెట్ లోంచి ఓ నోట్ల తీసి, అజిత్ కందించాడు రవి.

పది రూపాయల నోట్లు. అప్పుడే రిజర్వ్ బ్యా నుంచి డ్రాచేసి తీసుకొచ్చినట్టు—చాలా కొత్తగావున్న నోట్లు.

మొదటి, ఆఖరు నెంబర్స్ చూసి, నోట్లకట్టని రవి కిచ్చేశాడు అజిత్. "అపహరింపబడిన జుబేదా మవుతుంది?" అడిగాడు.

"ఆమె నా ప్రియురాలు" తడబడకుండా చె రవి. "ఇద్దరం ప్రేమించుకున్నాం. మా అమ్మ ఒప్పుకుని వుంటే ఆర్నెల్ల క్రితమే నా అర్ధాం వుండేది జుబేదా."

"మీరు చదువుకుంటున్నారా?" అడిగాడు అజిత్.

రవి ఆశ్చర్యపోయాడు క్షణకాలం. "ఎలా వూహించ గలిగారు నేను స్టూడెంట్ నని!" అడిగాడు తెప్పరిల్లి.

చిన్నగా నవ్వాడు అజిత్.

"ఇంతటి చిన్న విషయాన్నే వూహించి తెల్సుకో లేకంటే ఈ వృత్తి చెయ్యలేము మేము అట్టేకాలం. మీ మాటల్లో, చూపుల్లో ఉడుకురక్తపు ఛాయలు స్పష్టంగా తెలుస్తూనే వున్నాయి. సహజంగా విద్యార్థుల్లోనే అటు వంటి లక్షణాలు కన్పించేది. మీకు పెళ్ళికాలేదని మీరే చెప్పారు. జుబేదాగారిని చేసుకోలేక పోయారు మీ యింట్లో ఎదిరించి. అంటే ఆర్థికంగా మీరు అస్వతంత్రులు. వ్యాపారమో, వుద్యోగమో వుండివుంటే మిస్ జుబేదా మీ అర్థాంగి అయివుండేది ఏనాడో. మీ వేషాన్ని, మాటల్ని, చూపుల్ని, దృష్టిలో వుంచుకుని హేతు వాదంతో ఆలోచించి చూశాను. అంతే!"

చిన్నగా ఊపిరి పీల్చుకుని, ఒక్కసారిగా వదిలేశాడు రవి.

"జుబేదాని మీరు రక్షించగలరనే నమ్మకం ఏర్పడింది నాకు" అన్నాడు నవ్వుతూ.

"ఇంతకూ మీరేం చదువుతున్నారో చెప్పనేలేదు" నోరు విప్పాడు.

"మెడిసన్—నాలుగో సంవత్సరం" చెప్పాడు రవి.

ఆ ఉత్తరం, డబ్బు అతని కెలా అందాయో అడిగి తెల్సుకున్నాడు అజిత్. ఇంకా కొన్ని సంగతులు అడిగి తెల్సుకున్నాడు. జుబేదా చిరునామా, రవి చిరునామా తీసుకుని, రవిని పంపేశాడు.

రివాల్వింగ్ ఛైయిర్‌లో వెనక్కి వాలి కళ్ళు మూసుకున్న అజిత్‌ని పలకరించలేకపోయాడు ప్రతాప్.

7

కాలింగ్ బజర్ "బర్ ర్" మంటూ మ్రోగింది.

అజిత్, ప్రతాప్ వైపు చూశాడు.

గదిలోంచి బయటికెళ్ళి, ఇన్స్పెక్టర్ ప్రవీణ్‌ని వెంట బెట్టుకొచ్చాడు ప్రతాప్.

"అజిత్ జీ! విచిత్రమైన ఓ కేసులో మీ సహాయం కోసం వచ్చాను" అన్నాడు ప్రవీణ్, అజిత్ చూపించిన కుర్చీలో కూర్చుంటూ.

"చెప్పండి!" అన్నాడు అజిత్, సిగరెట్ వెలిగించుకుని ప్రవీణ్‌కి ఆఫర్ చేస్తూ.

"రాజగోపాల్ అనే వ్యక్తి వనజ అనే ఒక యువతిని తన వెంట తీసుకెళ్ళాడు. ఆమె అతని వెంట యిష్టపడి వెళ్ళలేదని ఆమె తరఫువాళ్ళు చెపుతున్నారు. సహజంగా కిడ్నాప్‌లు డబ్బుకోసం జరుగుతాయి. ఈ కేసు అందుకు పూర్తి విరుద్ధం. కిడ్నాప్ చేసిన ఆ వ్యక్తి ఆమె తరఫు వాళ్ళకు కొంత డబ్బు పంపాడు. అతను పాత నేరస్తుడు కాదు—" అంటున్నాడు ప్రవీణ్.

"పాత నేరస్తుడు కాదని మీకెలా తెల్సింది?" అడిగాడు అజిత్.

"అతను పంపిన వుత్తరం మీద, నోట్ల కట్టమీద వేలి ముద్రలు దొరికాయి. వాటిని పరిశీలించాము," చెప్పాడు ప్రవీణ్.

తల పంకించి, తర్వాత చెప్పమన్నట్లు చూశాడు అజిత్.

"అంతే! ఈ కేసులో మీ సహాయం కావాలి!"

"మిస్టర్ ప్రవీణ్! ఇలాంటి కేసులే నావద్దకు ఇప్పటికి రెండు వచ్చాయి" అంటూ సుమతి, జుబేదా కేసుల వివరాలు చెప్పాడు.

"మైగాడ్!" ఆశ్చర్యపోయాడు ప్రవీణ్.

బల్లమీదున్న ఫోన్ మ్రోగింది.

అజిత్ రిసీవర్ ఎత్తుకుని—"యస్!" అన్నాడు.

"డిటెక్టివ్ అజిత్ గారితో మాట్లాడాలి!" అంటున్నాడు అవతలి వ్యక్తి.

"మీకు కావల్సిన వ్యక్తినే మాట్లాడుతున్నాను" అన్నాడు అజిత్.

"అజిత్ జీ! నా పేరు సారధి. ఈరోజు వుదయం నా చెల్లెలు అపహరింపబడింది. నేను కాస్త పనుండి బజారు కెళ్ళి వచ్చేసరికి—"

"మీ చెల్లెలు పేరు?"

"వాణి."

రెండు నిమిషాలు మాట్లాడి రిసీవర్ పెట్టేశాడు అజిత్.

"తిరిగి మరో యువతి మాయమైంది. ఈమె తరఫు వాళ్ళకు కూడా అందరికీ అందినట్టే డబ్బు, వుత్తరం అందాయి—"

"ఎవరతను? ఆమె పేరేమిటి?"

"అతను అంటే నాకు ఫోన్ చేసిన అతనా?" అడిగాడు అజిత్.

అవునన్నట్లు తలూపాడు ప్రవీణ్.

"అతని పేరు సారధి. అతని చెల్లెలు పేరు వాణి. వాణి మాయమైంది. రాజగోపాల్ పేరు మీద వుత్తరం,

డబ్బు అందాయి సారథికి. అందరికిలాగే ఆ వుత్తరంలో తాము ప్రేమించుకొని దూరంగా వెళ్ళిపోతున్నామని వుందట."

"అజిత్ జీ! నా బుర్ర వేడెక్కిపోతోంది ఈ కేసుని తల్చుకుంటుంటే. ఎలా ప్రొసీడ్ కావాలో అంతుబట్టడం లేదు. ఇంకా ఎంతమంది యువతుల్ని ఆ రాజగోపాల్ మాయంచేస్తాడో వూహించలేము. కమీషనర్ వరకు ఈ విషయం వెళ్ళకముందే రాజగోపాల్ని పట్టుకోవాలి నేను. దయచేసి నాతో కల్సి పనిచెయ్యమని అడుగుతున్నాను," అని మౌనం వహించాడు ప్రవీణ్.

"ఈ కేసులో మీతో కల్సి పని చెయ్యటానికి నాకెటువంటి అభ్యంతరమూ లేదు," చెప్పాడు అజిత్.

"థాంక్స్! ఇపుడు నేనేం చెయ్యాలో చెప్పండి!" బల్లమీద కాస్త ముందుకు ఒంగాడు ప్రవీణ్.

"మిస్టర్ ప్రవీణ్! యువతుల్ని మాయంచేస్తున్న ఆ వ్యక్తిని పట్టుకునే బాధ్యత నేను వహిస్తాను. అతను పారిపోకుండా చూసుకునే బాధ్యత మీది."

"మీరు చెప్పేది నాకు సరిగా అర్థంకావటం లేదు అజిత్ జీ! అతను ఎక్కడున్నాడని? ఎప్పుడు పారిపోతాడని?" అడిగాడు ప్రవీణ్.

"మిస్టర్ ప్రవీణ్! తన పేరు రాజగోపాల్ అని వుత్తరంలో వ్రాశాడతను. అతని అసలు పేరు అది అవునో కాదో మనకు తెలియదు. మనకతను పట్టుబడేనంత వరకు అతని పేరు అదే అనుకుందాం. ఉదయం పది గంటల ప్రాంతంలో వాణి అనే యువతిని అపహరించిన రాజగోపాల్ ఇప్పుడప్పుడే మద్రాస్ వదిలి వెళ్ళివుండడు. మిస్టర్ ప్రవీణ్! ఈ నిమిషంనుంచి జాగ్రత్తగా కాపలా

కాయండి. మద్రాస్‌నుంచి వెళ్ళే అన్ని రూట్లల్లో వెయ్యి కళ్ళతో గమనిస్తుండాలి మీ శాఖ. పటిష్టమైన మీ శాఖల ఏర్పాట్లు చూసి రాజగోపాల్ కొద్ది రోజుల పాటు మద్రాస్‌లోనే వుండిపోతాడు. అప్పుడు మనకు తగినంత సమయం వుంటుంది_అతన్ని పట్టుకోవడానికి," అంటూ ప్రవీణ్‌కి ఏవేవో ఆదేశాలివ్వసాగాడు డిటెక్టివ్ అజిత్.

8

రాధ ఒంటినిండా సబ్బు రాసుకుంది. వీపు సరిగా అందటం లేదు చేతులకు. ఎలాగో తంటాలు పడుతోంది.

"రాధా!"

ఉలిక్కిపడింది రాధ. అమ్మ పిలుస్తోంది అనుకుంటూ గబగబ స్నానం పూర్తిచేసుకుంది.

"ఈ రోజుకు కాదేమిటే?"

"ఇదిగో_వచ్చేస్తున్నా!" అరిచి చెప్పింది రాధ. గబ గబ ఒంటిమీదున్న నీళ్ళ తేమని టర్కీ_టవల్‌తో తుడుచుకుని, కట్‌డ్రాయర్ వేసుకుంది. టవల్‌ని ఒంటినిండా చుట్టుకుని, బాత్రూంలోంచి బయటపడింది.

"నీకోసం ఎవరో వచ్చారు. హాల్లో కూర్చోబెట్టాను" చెప్పింది రాధ వాళ్ళమ్మ శాంతమ్మ.

హతోస్మి! తను సినిమాకెళ్ళాలని అనుకుంది. ఇదే సమయానికి ఎవరో వూడిపడటం_నిజంగా ఇది తన అదృష్టమే! వచ్చింది మరో ఆడో మరి! అనుకుంటూ__

"ఎవరమ్మా, ఆ వచ్చిన పుణ్యాత్ములు?" అడిగింది రాధ తల్లిని.

"ఎవరో డాక్టరట."

తర్వాత మాట్లాడలేదు రాధ. వంట గదిని ఆనుకుని వున్న తన గదిలోకి వెళ్ళి, పది నిమిషాల్లో ముస్తాబు ముగించుకుని, హాల్లోకి వెళ్ళింది.

"నమస్తే! నేనే రాధని." అంది హాల్లో కుర్చీలో కూర్చునివున్న ఖలీల్‌ని చూస్తూ.

ఖలీల్ ప్రతి నమస్కారం చేశాడు.

"సిస్టర్! నువ్వు నన్ను క్షమించాలి!" అన్నాడు దీనంగా మొఖం పెట్టి.

"విషయం ఏమిటో చెప్పండి తప్పకుండా క్షమిస్తాను" అంది రాధ నవ్వేసి.

"లేడీ డాక్టర్ సునంద గంట క్రితం నా కారు క్రింద పడింది. ప్రమాదం వెంట్రుకవాసిలో తప్పిపోయింది."

"ఇపుడెలా వుంది సునందగారికి?" ఆత్రుతగా అడిగింది రాధ.

"పెద్ద ప్రమాదం ఏం జరగలేదు దేవుని దయవల్ల స్పృహలోకి వచ్చి నీ పేరు చెప్పి పంపింది నన్ను."

"ఇంతకూ సునందగారు ఇపుడు ఏ హాస్పిటల్లో వున్నారు?"

"నా డిస్పెన్సరీలోనే వున్నారమ్మా! నేను డాక్టర్ని. అడయార్‌లో వుంటున్నాను" చెప్పాడు ఖలీల్.

రాధ జనరల్ హాస్పిటల్లో నర్సుగా వుంటోంది. లేడీ డాక్టర్ సునంద అదే హాస్పిటల్లో ఐ స్పెషలిస్ట్. సునంద సహాకారంతోనే రాధ నర్సు కాగలిగింది.

"మీ పేరు?" అడిగింది రాధ.

"శ్రీనివాస్."

"పదండి!" రాధ గుమ్మంవైపు నడిచింది,

ఖలీల్ ఆమె వెనకే వెళ్ళాడు.

కాఫీ కప్పులతో హాల్లోకొచ్చిన శాంతమ్మకి కూతురు గాని, కొత్త వ్యక్తిగాని అగుపించలేదు. ఆశ్చర్యపోతూ వీధివరండాలోకెళ్ళి నిలబడి, వీధి చివరికంటా చూసింది శాంతమ్మ.

ఖలీల్, రాధ వెళ్తున్న ఫియట్ కారు వీధి మలుపు తిరుగుతోంది అప్పుడే.

ఏదో గొణుక్కుంటూ ఇంట్లోకొచ్చేసింది శాంతమ్మ.

ఆదివారం కావటంతో సినిమా కెళ్ళాలని ప్రోగ్రాం వేసుకున్న రాధ, ఖలీల్ చేతిలో చిక్కిపోయింది.

"శ్రీనివాస్‌గారూ!" పిల్చింది రాధ.

"ఏమిటమ్మా!" అన్నాడు ఖలీల్ వెనుదిరిగి చూడకుండా. డ్రైవింగ్ మీదే వుందతని దృష్టి మొత్తం.

"మీకు డ్రైవింగ్ సరిగా రాదా?" అడిగింది రాధ.

ఖలీల్ నవ్వి, "పది సంవత్సరాలనుంచీ నాకు కారు వుందమ్మా!" అన్నాడు.

"అయితే సునందగారి మీదికి కావాలనే కారు నడిపారా?"

"నువ్వు పొరబడుతున్నావమ్మా! తప్పు నాదికాదు. పరధ్యానంగానడుస్తూ ఆవిడే నా కారు క్రిందపడింది.'

రాధ ఏదో మాట్లాడబోయి, ఆగిపోయింది – కారు ఓ ఆవరణంలోకి తిరిగే సరికి.

ఖలీల్ క్రిందికి దిగాడు.

తోటలో నవ్వుతున్న గులాబీలను చూసి, అటువై నడిచింది రాధ. ఒక గులాబీని కోసుకుని వాసన చూసిం

పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్తున్నా ఖలీల్.

అతని వెనకే పరుగెత్తింది రాధ మేడమీదికి.

"సునందగారిని గదిలోవుంచి తాళం వేశారా?" అ
గింది రాధ, గది తాళంతీస్తున్న ఖలీల్ ని చూస్తూ.

బదులు చెప్పలేదు ఖలీల్. ఒకచేత్తో తలుపు తెరి
పట్టుకుని, రెండోచేత్తో రాధ మెడమీద చేయివేసి గ
లోకి తోశాడు.

విసురుగా వెళ్ళి నిలదొక్కుకోలేక తూలిపడిపోయిం
రాధ, సోఫాకి కాస్త దగ్గరగా. వెంటనే లేచి నిలబడ
దామె, శ్రీనివాస్ ఎందుకు తోశాడోనని ఆలోచిస్తూ.

"ఇలా వచ్చి కూర్చో! మేమూ నీలాగే మో
పోయాము" చెప్పింది జుబేదా. జుబేదాతోపాటు
గదిలో మరో ముగ్గురు యువతులున్నారు. ఆశ్చర్యం
చూస్తూ వాళ్ళవైపు సాగింది రాధ.

9

"శాంతమ్మగారికి___

రాధ నేను లేచిపోతున్నాము. మా కోసం వెతి
ప్రయత్నాలు చెయ్యకండి! ఎప్పుడో తిరిగివచ్చి మిమ
చూడగలము. అప్పటివరకు మీరు మౌనంగా వుం
మీకే మంచిది. ఈ విషయాన్ని నలుగురికీ చెప
అల్లరి పడకండి! అలాచేస్తే నవ్వులపాలు అయ్యేది !

శ్రీనివా

ఉత్తరాన్ని మడిచి బల్లమీద పడేశాడు ప్రతా
అజిత్, శాంతమ్మ మొఖంలోకి చూశాడు.

"ఈ వుత్తరంతోపాటు ఏదైనా డబ్బు అ
మీకు?"

తల అడ్డంగా వూపింది శాంతమ్మ.

"ఎవడో కుర్రాడు తెచ్చి ఈ కాగితం యిచ్చాడు నాయనా! ఏం చెయ్యాలో తోచక పక్కింటి ఆసామిని అడిగేసరికి మీ పేరు చెప్పి పంపించాడు" అంటూ ఆ సాయంత్రం డాక్టర్ శ్రీనివాస్ అనే యువకుడు తన యింటికి రావటం, రాధ అతని వెంట వెళ్ళిపోవటం వివరంగా చెప్పిందామె.

నాలుగైదు ప్రశ్నలు అడిగి శాంతమ్మకి ధైర్యం చెప్పి, పంపేశాడు అజిత్.

"ప్రతాప్! ఈ శ్రీనివాస్‌కి ఆ రాజగోపాల్‌కి ఏదైనా సంబంధం వుందంటావా?" అడిగాడు అజిత్ కుర్చీలో వెనక్కి వాలుతూ.

"ఎంతమాత్రం లేదు" అన్నాడు ప్రతాప్.

"పొరబడుతున్నావు ప్రతాప్! ఈ శ్రీనివాసే ఆ రాజగోపాల్. కాస్త లోతుకు దిగి ఆలోచించు. రాజగోపాల్, శ్రీనివాస్ ఒకే వ్యక్తి అనే దృష్టితో ఆలోచించు."

కాసేపు బుర్రకి పదును పెట్టాడు ప్రతాప్.

"ఏం అంతుబట్టడంలేదు" అన్నాడు చివరికి.

అజిత్ కళ్ళు మూసుకుని చెప్పసాగాడు.

"మద్రాసులో యువతుల్ని మాయం చేస్తున్న వ్యక్తి పేరు రాజగోపాల్ అని తెల్సు మనకు, అతని అసలు పేరు వేరే ఏదో వుండొచ్చు! ఇక్కడ అప్రస్తుతం. రాజగోపాల్ యువతుల్ని మాయం చేస్తున్నాడు ఎందుకో పెళ్ళి చేసుకోవడానికంటూ వుత్తరాల్లో తెలియజేశాడు. సుమతి మొదలుకుని వాణివరకు ఆయా యువతులకు సంబంధించిన వాళ్ళకి వుత్తరాలతోపాటు డబ్బు కూడా పంపాడు. శాంతమ్మకి డబ్బు పంపలేదు రాజగోపాల్, ఎందుకు?

శాంతమ్మ రాజగోపాల్ ని చూసేసింది. అతని ఆకారము ఇంకా కొన్ని వివరాలు తెల్సిపోయాయి శాంతమ్మకి, చిన్న ట్రిక్ చేశాడు రాజగోపాల్, తను ఎంత వద్దని వుత్తరాల ద్వారా వారించినా, తను అపహరించిన యువతుల తరఫు వాళ్ళు డిటెక్టివ్ ల సహాయమో, పోలీసుల సమాచారమో తీసుకుంటారని తెల్సు రాజగోపాల్ కి మనల్ని తికమక పెట్టాలని అలా చేశాడు. అంతే!'' అని కళ్ళు తెరిచాడు అజిత్.

''రాజగోపాల్ ఏ క్షణంలో ఏ యువతిని అపహరిస్తాడో అర్థం కావటం లేదు—'' అంటున్నాడు ప్రతాప్.

''ప్రతాప్! రాజగోపాల్ సాధారణమైన నేరస్తుడు అయివుండడు. అయివుంటే ఇంత విచ్చలవిడిగా డబ్బు వెదజల్లడు. నా అనుమానం నిజమైతే అతని వెనక ఏదో పెద్ద పథకం వుంది. అదేమిటో తెల్సుకోవాలి మనం. మద్రాసులోని యువతుల్ని అందరినీ కాపాడ్డానికి ప్రయత్నించే కంటే రాజగోపాల్ ని పట్టుకోవటానికి శ్రమించడం వుత్తమం. అతను పట్టుబడితే అతని పథకం నిల్చిపోవటంతోపాటు అదేమిటో కూడా తెల్సిపోతుంది—'' అని ఆగాడు అజిత్.

''ఆడవాళ్ళని అమ్మే వ్యాపారానికి సంబంధించిన ముఠా వాడేమో రాజగోపాల్?'' తన అనుమానాన్ని బయటపెట్టాడు ప్రతాప్.

''నీ అనుమానం సరైనది కాదు. అటువంటి ముఠాకు సంబంధించినవాడై వుంటే డబ్బు ఎందుకు పంపుతాడు?''

నిజమే! తను ఆ పాయింటు మర్చేపోయాడు. తీవ్రంగా చాలా తీవ్రంగా ఆలోచనల్లో మునిగిపోయాడు ప్రతాప్.

10

రిజర్వు బ్యాంక్ లోంచి వెలుపలికి వచ్చాడు ప్రతాప్. టాక్సీ ఎక్కి జార్జిటౌన్ చేరుకున్నాడు. మింట్ స్ట్రీట్ లో ఓ యింటి ముందు కెళ్ళి తలుపు తట్టాడు.

సేఠ్ ధర్మిచంద్ తలుపు తీశాడు. ప్రతాప్ ని చూస్తూ- "ఎవరు మీరు?" అన్నాడు.

"ధర్మిచంద్ మీరేనా?" ప్రతాప్ అడిగాడు.

తలూపాడు ధర్మిచంద్.

"నావెంట పోలీస్ స్టేషన్ కి రావాలి మీరు," చెప్పాడు ప్రతాప్, ధర్మిచంద్ ని పరిశీలనగా చూస్తూ.

ధర్మిచంద్ బెదిరిపోయాడు.

"ఇంతకూ మీ రెవరు?" అన్నాడు తడారిన గొంతులో.

"ప్రయివేట్ డిటెక్టివ్ ని. నా పేరు ప్రతాప్."

"ప్రతాప్ జీ! లోపలికి రండి! వివరంగా మాట్లాడుకోవచ్చు" అంటూ వెనుదిరిగాడు ధర్మిచంద్.

ప్రతాప్, ధర్మిచంద్ ని అనుసరించాడు. ఇద్దరు మేడ మీదికి చేరుకున్నారు.

"కూర్చోండి ప్రతాప్ జీ!" అన్నాడు ధర్మిచంద్ ఓ గదిలోకి వెళ్ళిన తర్వాత ప్రతాప్ కి కుర్చీ చూపిస్తూ.

ప్రతాప్ కూర్చున్నాడు. ఎదురుగా నున్న కుర్చీలో ధర్మిచంద్ ని కూర్చోమని చెప్పి–"మీరు పోయిన నెల అంటే ఆగస్టు పదిహేనవ తారీఖున రిజర్వు బ్యాంకునుంచి మూడు లక్షల రూపాయలు డ్రా చేశారు. ఆ డబ్బు ఏం చేశారు?" అడిగాడు కర్కశంగా.

"వ్యాపారంలో పెట్టాను."

"వివరంగా చెప్పండి!"

చెప్పాడు ధర్మిచంద్.

"ప్రతాప్‌జీ! ఖలీల్ అనే వ్యక్తి నా వద్దకు కొన్ని వజ్రాలు తీసుకొచ్చాడు. డబ్బు యిచ్చి అతనివద్ద వజ్రాలు కొనుక్కున్నాను. అలా చెయ్యటం నేరం కాదు."

"నాన్‌సెన్స్! అధిక ప్రసంగం మాని ఖలీల్ ఎడ్రస్ చెప్పండి!"

"సారీ ప్రతాప్‌జీ! మా బిజినెస్ టరమ్స్‌లో అది చెప్పటానికి లేదు. ఆ విధంగా ప్రమాణాలు చేసుకున్నాం మేము."

"సేఠ్‌జీ! మీరు యిచ్చిన డబ్బుతో ఖలీల్ కొన్ని నేరాలు చేశాడు. అవి మీకూ చుట్టుకోక మునుపే అతని ఎడ్రస్ చెప్పండి!"

ధర్మిచంద్ విధిలేనట్లు నోరు తెరిచాడు.

"నా యింట్లోనే వుంటున్నాడు ఖలీల్. అడయార్‌లో వుంది ఆ యిల్లు. ఆ యింటిని అతనికి నేనే అమ్మాను."

ధర్మిచంద్‌ని యింకా ఏవో రెండు మూడు ప్రశ్నలు అడిగి, ఆ యింట్లోంచి బయటపడ్డాడు ప్రతాప్.

* * * *

కుర్చీలో కూర్చునివున్న ఖలీల్ చెంప ఛెళ్‌మంది.

"చెప్పు! సుమతిని ఏం చేశావు?" అడిగాడు ప్రతాప్.

ఖలీల్ సమాధానం చెప్పలేదు.

తిరిగి బలంగా చెంపమీద కొట్టాడు ప్రతాప్. "ఇంతటితో వదిలెయ్యము. చిత్రహింసచేసి అయినా సరే నీ నోటివెంట నిజం పలికిస్తాము. ఏం చేశావు సుమతిని? నీవు అప

హరించిన యువతులందరూ వున్నారు. సుమతి మాత్రమే లేదు. ఊఁ! మాట్లాడు.''

అప్పటికీ నోరెత్తలేదు ఖలీల్.

తిరిగి చేయి ఎత్తాడు ప్రతాప్.

''అతన్ని కొట్టి నిజం చెప్పించలేవు ప్రతాప్! నీలాగే శిక్షణపొందివున్న గూఢచారి అతను'' అజిత్ చెప్పాడు.

''అతను గూఢచారా?'' ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ ఆశ్చర్యపోయాడు.

అవునన్నట్లు తలూపాడు అజిత్.

''ప్రతాప్! వచ్చి కూర్చో!''

అజిత్ మాట కెదురు చెప్పలేక వెనుదిరిగాడు ప్రతాప్.

ఆ గదిలో యింకా కమీషనర్ ఆఫ్ పోలీస్, మరో ఇద్దరు అధికారులు వున్నారు.

''మిస్టర్ ఖలీల్!'' నెమ్మదిగా పిలిచాడు అజిత్.

అజిత్ వైపు చూశాడు ఖలీల్.

''మీరు ఆరితేరిన గూఢచారులు. బెదిరింపులకు, దెబ్బలకు లొంగడు గూఢచారి. ఆ సంగతి నాకు తెల్సు. దయచేసి ఒకే ఒక ప్రశ్నకు సమాధానం యివ్వండి! సుమతిని ఏం చేశారు?'' అడిగాడు అజిత్.

''మిస్టర్ అజిత్!'' ఖలీల్ నోరు విప్పాడు. ''మిమ్మల్ని చూడటం యిదే ప్రథమం. ముందు నా ప్రశ్నలకు మీరు బదులివ్వండి! నేను ఎక్కడా ఎటువంటి పొరపాటూ చెయ్యలేదు. మీరు, నేను యువతుల్ని దాచిన యింటి నెలా కనుక్కోగలిగారో ఎంత వూహించినా అర్థం కావడం లేదు. అభ్యంతరం లేకంటే చెప్పండి!''

"మిస్టర్ ఖలీల్! మీరు యువతుల్ని మాయంచేస్తూ పంపిన నోట్లకట్టలు మా చేతుల్లో పడ్డాయి. వాటిని దృష్టిలో వుంచుకుని ఆలోచించాము. ఆడవాళ్ళని అదృశ్యం చేస్తున్న ఆ వ్యక్తికి పెద్ద పెద్ద బ్యాంకుల్లో అక్కౌంటు వుండి వుంటుందని తీర్మానించుకున్నాం. మీరు పంపిన నోట్లు చూసి, ఆ సీరియల్ నెంబర్ మీద సేట్ ధర్మచంద్ కి మూడు లక్షల రూపాయలు యిష్యూ చేసినట్టు రిజర్వు బ్యాంక్ వాళ్ళు చెప్పారు. ధర్మచంద్ ని బెదిరించేసరికి మీ చిరునామా బయటపడింది."

"దట్సాల్ రైట్! నన్నేం చేస్తారు? చంపేస్తారా?" అడిగాడు ఖలీల్.

తల అడ్డంగా వూపాడు అజిత్.

"సుమతిని ఏం చేశారో చెప్పండి!" అన్నాడు.

ఒక్క క్షణం ఆలోచించి, "సుమతిని న్యూ ఐలెండ్ కు పంపించాను..." అంటూ అన్ని విషయాలు వివరంగా చెప్పాడు ఖలీల్.

"కమీషనర్ జీ! తగిన బందోబస్తుతో వెళ్ళి న్యూ ఐలెండ్ భూభాగం మీదున్న శత్రువుల్ని వెంటనే కస్టడీలోకి తీసుకోండి మీరు. ఆ న్యూ ఐలెండ్ మన సరిహద్దుల్లోనే వుంది. సో–దానిమీద పాకిస్తానీయులకు ఎటువంటి హక్కూ లేదు–" అని చెప్పాడు అజిత్.

"ఇంతకూ ఆ ద్వీపం ప్రత్యేకత ఏమిటి అజిత్ జీ!" అప్పటివరకు మౌనంగా వున్న ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ అడిగాడు.

"ఆ ద్వీపంనిండా వజ్రాల గనులు వున్నాయని తన పరిశోధనలో కనుక్కొగలిగాడు ప్రొఫెసర్ జలాలుద్దీన్.

అతను యిపుడు జీవించిలేడు. ప్రొఫెసర్ జలాలుద్దీన్ డైరీల సహాయంతో పాకిస్తాన్ ప్రభుత్వం పెద్ద పథకాన్ని తయారుచేసింది. న్యూ ఐలెండ్‌లో దొరికే వజ్రాల్ని అమెరికాకి ఎగుమతిచేసి, అక్కడనుంచి యుద్ధ పరికరాల్ని తెప్పించుకుని—తిరిగి మరోసారి మన దేశంమీద విరుచుకు పడాలని పన్నాగం పన్నింది పాకిస్తాన్. అయినా నీతి ముందు అవినీతి ఎప్పుడూ ఓడిపోతూనే వుంటుంది—" అని ఆ గదిలోంచి బయటికి నడిచాడు డిటెక్టివ్ అజిత్. ★

—: ఐపోయింది :—